# RAF SECTOR
## NEWS CLIP
## 01/04/19

TO SERVE HUMANITY WITH SENSITIVE POLICING

**Prajashakti (Nagari,AP)**

# నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోండి

ప్రజాశక్తి-పిచ్చాటూరు: ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించు కోవాలని ఎస్ఐ రామాంజనేయులు ఆధ్వర్యంలో కారూరు, అడవికొడియం బేడు గ్రామ పంచాయతీలలో సిఆర్‌పిఎఫ్ బలగాలతో పోలీసులు శనివారం సాయంత్రం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 11వ తేదీ జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి అందరూ సహకరించాలని కోరారు. గొడవలు, అల్లర్లు గ్రామాల్లో జరగకుండా పోలీసులు ముందుస్తు చర్యలతో శాంతి భద్రత పరిరక్షణకు వేగం పెంచాలని తెలిపారు.



గతంలో ఎన్నికల సమయాలలో జరిగిన అవాంఛనీయ సంఘటనలు దృష్టిలో ఉంచుకొని పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో కవాతు నిర్ణయించారు. ఎవరైనా ప్రలోభాలకు గురిచేసినా, బెదిరింపులకు దిగినా పోలీసులుకు సమాచారం అందించాలని సూచించారు.



ప్రచార రథం

పిచ్చాటూరు: ఓటు హక్కును ప్రతి ఒక్కరూ నిర్భయంగా వినియోగించుకొనేలా ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ఎన్నికల సంఘం ప్రత్యేక ప్రచార రథాన్ని ఏర్పాటుచేసి గ్రామ, గ్రామాలకు తిరుగుతూ ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలను అందించి ప్రజల్లో ధైర్యాన్ని నింపుతుంది. మండలంలోని శనివారం ప్రతి గ్రామ పంచాయతీలో ఓటుకు నోటు మనకు చేటు, ఓటు మన హక్కు నిజాయితీగా ఓటేద్దాం, ఓటే మన బలం, అది వేల కట్ట లేనిది అనే నినాదాలు, గేయాలు, పాటలతో ఈ చైతన్య రథం ఓటర్లును ఆలోచించేలా గ్రామాల్లో సందడి చేస్తూ ప్రజల ముందుకొచ్చింది. ప్రజలు ఆశక్తిగా తిలకించారు.

Sakshi (Kadapa,AP)

# సీఆర్‌పీఎఫ్ బలగాల కవాతు



**కవాతు నిర్వహిస్తున్న సీఆర్‌పీఎఫ్ బలగాలు**

ప్రొద్దుటూరు క్రైం : పట్టణంలోని పలు ప్రాంతాల్లో సీఆర్‌పీఎఫ్ బలగాలతో కలిసి త్రీ టౌన్ పోలీసులు ఆదివారం సాయంత్రం కవాతు నిర్వహించారు. ఆచార్లకాలనిలోని వాసవి కల్యాణ మండపం నుంచి కాల్వకట్ట, పొట్టిపాడు రోడ్డు, జమ్మలమడుగు రోడ్లలో కవాతు నిర్వహించారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రజల్లో ధైర్యం కల్పించడానికి కవాతు చేపడుతున్నట్లు త్రీ టౌన్ సీఐ జయా నాయక్ తెలిపారు. ప్రజలు నిర్భయంగా ఓటు వేయాలని ఆయన అన్నారు.

Sakshi (Kadapa,AP)

# ప్రశాంత ఎన్నికలకు సహకరించండి



మాట్లాడుతున్న రూరల్ సీఐ భాస్కర్ గౌడ్

చిన్నశెట్టిపల్లె (రాజుపాళెం) : ఖాజీపేట : ప్రశాంతంగా ఎన్నికల పూర్తి చేసేందుకు సహకరించాలని ప్రొద్దుటూరు రూరల్ సీఐ భాస్కర్ గౌడ్ గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు.ఆదివారం ఆయన చిన్నశెట్టిపల్లె గ్రామంలో పర్యటించారు.ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. గోడవలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం సీఆర్పీఎఫ్ బలగాలతో రూరల్ సీఐ, రాజుపాళెం ఎస్ఐ లక్ష్మీప్రసాద్‌రెడ్డి తమ సిబ్బందితో వివిధ పార్టీల నాయకులకు సంబంధించిన గడ్డివాములు, ఇళ్లలో సోదాలు చేశారు.

## Photos of Deployment/ Fam-Ex Of RAF









**सी0आर0पी0एफ0 सदा अजेय, भारत माता की जय।**